

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



సోమవారం, 24 జూన్ 2024


# పిఠాపురం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా

* వైసీపీ వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టించింది
* నిర్వీర్యమైన వ్యవస్థల్ని కూటమి ప్రభుత్వం గాడిన పెడుతుంది
* పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు
* చేబ్రోలుకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు



శతఘ్ని న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన అజెండాగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేయాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొణిదెల నాగబాబు గారు సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. స్థానిక ఎన్నికల్లో జనసేన కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందనీ, అదే సమయంలో పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ టీడీపీ, బీజేపీలకు అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. ఆదివారం మధ్యాహ్నం పిఠాపురంలో చేబ్రోలుకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ భ్రష్టుపట్టించేసింది. ప్రకృతి వనరులను ఆ పార్టీ నాయకులు అడ్డంగా దోచుకున్నారు. కేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధులు మొత్తం దారి మళ్లించేశారు. చివరికి సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు సృష్టించారు. కూటమి ప్రభుత్వం నిర్వీర్యమైన వ్యవస్థలన్నింటినీ బలోపేతం చేస్తుంది. అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదు. ముఖ్యంగా అక్రమ మైనింగ్ ని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. పర్యావరణానికి హాని తలపెట్టే ఏ ఒక్కరిని ఉపేక్షించం. పర్యావరణ శాఖ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి వద్దే ఉంది. పర్యావరణ పరిరక్షణకు ఆయన పెద్ద పీట వేస్తారు. చెరువులు, నదులు, కొండలు మన జాతీయ సంపద. వాటి నుంచి వచ్చే ఆదాయం ఆయా గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడాలి. ఎవరు తప్పు చేసినా శిక్ష తప్పదు. స్థానికంగా సమస్యల పరిష్కారం, పార్టీ శ్రేణులను సమన్వయ పర్చే బాధ్యత తాత్కాలికంగా శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ కి అప్పగించాము. త్వరలో పిఠాపురం ప్రజల కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరఫున ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తాము" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ కన్వీనర్ శ్రీ వేములపాటి అజయ్ కుమార్, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పిఠాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు నాట్యాచార్యులు శ్రీ నాగబాబు గారిని కలిసి వారి సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కళాకారుల సమస్యలు పరిష్కరిస్తామని శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరఫున హామీ ఇచ్చారు.



# ఎమ్మెల్యే బలరాముడికి ఘనస్వాగతం

శతఘ్ని న్యూస్: రాజానగరం, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భారీ విజయం సాధించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టి నియోజకవర్గానికి తిరిగివచ్చిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు నియోజకవర్గంలో అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీ, కార్ ర్యాలీ తో రోడ్లన్నీ జనమయంతో నిండిపోయాయి. రోడ్లన్నీ వేలాదిగా బైకులు కార్లతో కిక్కిరిసిపోయాయి. అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ కదం తొక్కిన బి.ఆర్.కె అభిమానులు, ఎండియె సైన్యం. భారీ హోర్డింగ్లు, కటౌట్లు, ఫ్లెక్సీలు, జెండాలతో అడుగడుగునా పండగ వాతావరణం. కళ్ళు మిరుమిట్లు గొలిపే బాణాసంచాతో ఆకట్టుకున్న హరివిల్లు. పలుచోట్ల భారీ గజమాలలతో స్వాగతం పలికిన అభిమానులు. అంబరాన్నంటే సంబరాలతో బలరాముడికి అపూర్వ స్వాగతం పలికిన అభిమానులు, ఎన్డీఏ శ్రేణులు.







# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం






శతఘ్ని న్యూస్: తిరుపతి టౌన్, తిరుచానూరు, ఆర్.కె కళ్యాణ మండపంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశానికి తిరుపతి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మరియు చిత్తూరు జిల్లా జనసేన నాయకులు హాజరు అవడము జరిగింది. జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలకు అనుబంధంగా కార్మిక సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. కావున కార్మిక శ్రేయస్సు కోసం జనసేన పార్టీ అనుబంధంగా కార్మిక యూనియన్ గా "జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్" ఏర్పాటు చేసే ప్రక్రియలో భాగంగా సర్వసభ్య సమావేశము ఆదివారము ఉదయం ఆంధ్రప్రదేశ్ నుండి వివిధ డిపార్ట్మెంట్ ఎలక్ట్రికల్, విద్య, వైద్యం, పంచాయితీ రాజ్, తిరుమల తిరుపతి దేవస్థానం, ఆర్టీసీ ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ ట్రేడ్ యూనియన్ కోసం గత 5 ఏళ్లుగా కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ అధిష్ఠానంలో నాదెండ్ల మనోహర్ మరియు నాగబాబుతో టెలికాన్ఫరెన్స్ ద్వారా పర్సనల్ గా కలిసి ట్రేడ్ యూనియన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమములో అశోక్ కుమార్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న ఉద్యోగులను ఒక తాటిమీదకు తీసుకువచ్చి ఈరోజు సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొనివెళ్లి జనసేనకు అనుసంధానముగా ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ చేసే విధంగా పార్టీ నాయకులను ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు కొరడము జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 24 జూన్ 2024




## జనసైనికుల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం, కుందుర్పి మండలం, బండమీదపల్లి గ్రామంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం భారీ స్థాయిలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వర్యులు బాల్యం రాజేష్, నియోజకవర్గ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గంగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పంచాయితీల్లో జనసేన పార్టీ నిర్వహించబోయే సమావేశాల గురించి, జనసేన పార్టీ బలోపేతం గురించి, పార్టీ కార్యక్రమాలు గురించి, టిడిపి అధిష్టానం జనసేన పార్టీకి & పార్టీ అధినేతకు ఇచ్చిన ప్రాధాన్యతను గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం పట్టణ ఉపాధ్యక్షులు, కుందుర్పి మండల నాయకులు, మండల కమిటీ సభ్యులు, బండమీదపల్లి గ్రామ జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న పార్వతీపురం మండల అధ్యక్షురాలు ఆగూరు మణి



శతఘ్ని న్యూస్: పార్వతీపురం, అందరికీ నమస్కారం ఆదివారం నర్సిపురం గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఆగూరు మణి నర్సిపురం వీధుల్లో పర్యటించారు ముఖ్యంగా మహిళల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చాకలి వీధి మరియు కుమ్మరి వీధి మధ్యలో గల వీధిలో నీటి సమస్య ఉంది. అక్కడ చిన్న పైపు వేయడం వలన అలాగే చిన్న ధార రావడం వలన ఒక బిందె నీళ్లు నిండటానికి 20 నిమిషాలు సమయం పడుతుంది. అందువలన ఆ పైపు మార్చి పెద్ద పైపు వేయమని మహిళలు ఆగురు మణికి చెప్పడం జరిగింది. ఆగురు మణి గారు స్పందిస్తూ మీ యొక్క సమస్యను ఎమ్మెల్యే బోనుల విజయ్ చంద్ర దృష్టికి తీసుకువెళ్తాను మీ సమస్య పరిష్కారమయ్యేటట్లు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## జనసంఘ్ వ్యవస్థాపకులు వర్ధంతి-నివాళులు అర్పించిన బిజెపి, జనసేన



శతఘ్ని న్యూస్: జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్.శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బెలుగుప్ప మండల కేంద్రంలోని రజనీ ఇంటర్నెట్ సెంటర్ నందు ఆయన చిత్రపటానికి పూలు వేసి బిజెపి, జనసేన నాయకులు నివాళులు అర్పించారు. వర్ధంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన పలు సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వన్నూరుస్వామి, బిజెపి నాయకులు హరినాథ్ గుప్తా, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మనుబోలు లో విజయోత్సవ ర్యాలీ




శతఘ్ని న్యూస్: సర్వేపల్లి,మనుబోలు, ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేజిక్కించుకున్న ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జనసేన–టిడిపి నాయకులు అన్నారు. శనివారం ఎన్డీఏ కూటమి విజయం సాధించిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వెంకటాచల మండలంలోని గొలగమూడిలోని వెంకయ్య స్వామి ఆలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. వైసిపి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు ఎన్నికల్లో కూటమిని ఆదరించి గెలిపించారన్నారు. తమ పార్టీలకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షుడు ప్రసాద్ పవన్ జాకీర్ సురేష్ విష్ణు ఖాదరవల్లి ఉదయ్ వెంకయ్య చందు టిడిపి నాయకులు పచ్చిపాల రామిరెడ్డి దండు చంద్రశేఖర్ రెడ్డి సుధాకర్, రెడ్డి రావుల, అంకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనశక్తి ట్రేడ్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న శ్రీమతి వినుత కోటా

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారానికి కొత్తగా జనశక్తి ట్రేడ్ యూనియన్ అనే పేరుతో ఏర్పాటు చేయడానికి ఆదివారం తిరుపతిలో గాయత్రి రెసిడెన్స్ నందు సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినుత కోటా మాట్లాడుతూ గత 5 సంవత్సరానికి ఈ జనశక్తి ట్రేడ్ యూనియన్ వారు జనసేన పార్టీ గెలుపుకు, కూటమి గెలుపుకు కృషి చెయ్యడాన్ని అభినందించారు. కొత్త ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ట్రేడ్ యూనియన్ ద్వారా కాంట్రాక్టు, టెంపరరీ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వారి యూనియన్ ఏర్పాటుకి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు, జనసేన పార్టీ కావలి ఇంఛార్జి అలహరి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది



## జనసేన ఆధ్వర్యంలో బొడ్లపాడు గ్రామంలో వీధిదీపాల మరమ్మత్తు




శతఘ్ని న్యూస్: మన్యం జిల్లాకి సంబంధించిన పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం బొడ్లపాడు గ్రామంలో గత కొన్ని రోజులుగా గ్రామంలో విద్యుత్ దీపాలు వెలగక మరమ్మత్తు చేయించే బాధ్యత తీసుకునే వాళ్ళు లేక చీకటి రోజులు గడిపారు. స్థంబాలకు బల్బులు వెలగక ప్రజలు రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. వాటిని దృష్టిలో పెట్టుకొని శనివారం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ లైన్ మేన్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి ప్రతి స్థంభానికి బల్బులు వెయించడం జరిగింది. ఎండీఏ కూటమి ప్రభుత్వం పైన ప్రజలు చూపించే నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత టీడీపీ బీజేపీ ఉమ్మడి పార్టీల బలపరిచిన జనసేన పార్టీ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ నాయకత్వంలో ఏ ఊరులో ఎలాంటి సమస్య వచ్చిన తక్షణమే స్పందించాలి అని ప్రతి గ్రామంలో ఉన్నటువంటి టీడీపీ జనసేన నాయకులుకు తెలియజేయడం జరిగింది. కనుక ఊరు బాధ్యత ప్రతి ఒక్కరం తీసుకోవాలి, ఊరు అభివృద్ధి కోసం పార్టీలకి అతీతంగా సానుకూలంగా స్పందించాలి అని కోరుకుంటున్నాను. ఎందుకంటే జనం కోసం జనసేన ప్రజలు కోసం పవన్ కళ్యాణ్ అని నేను ఎప్పుడు నమ్ముతున్నాను చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బొడ్లపాడు గ్రామ టీడీపీ జనసేన నాయుకులు అభిమానులు దగ్గర ఉండి బాధ్యత తీసుకున్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 24 జూన్ 2024







## పైనాపురంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ





శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలం, పైనాపురం గ్రామపంచాయతీ నందు ఆదివారం జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన కావలి మస్తాన్, వారి సతీమణి కవిత దంపతులిద్దరికి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ 10 సంవత్సరాలపాటు అలుపెరగని పోరాటం చేసి ఎన్డీఏ కూటమిలో భాగంగా 100% విజయాన్ని సాధించింది. సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలనేటువంటి ఉద్దేశంతో ఈరోజు ప్రజా ప్రభుత్వ స్థాపనలో భాగంగా ముత్తుకూరు మండలంలోని పైనాపురం పంచాయతీ నాయకుడు కావలి మస్తాన్ వారి సతీమణి కావలి కవిత దంపతులిద్దరూ కూడా జనసేన పార్టీ కోసం కృషిచేసి ఈరోజు వాళ్ళ గ్రామంలో జనసేన జెండాని ఆవిష్కరించే దానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించారు. గ్రామంలో కూడా అనేక సమస్యలపై పోరాటం చేసి ముత్తుకూరు మండలంలోని ఒక చరిత్ర సృష్టించే విధంగా జనసేన పార్టీని అన్ని పంచాయతీలలో కూడా జెండా ఆవిష్కరణలు చేసి గ్రామాలలో సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించుకుంటూ ఎన్డీఏ కోట మీద భాగంగా జనసేన పార్టీని ఇంకా బలంగా ముందుకు తీసుకువెళ్తామని చెప్పి ఈరోజు వాళ్ళు కృషి పట్టుదల అంటే వీటన్నిటికీ ప్రధాన కారణం పవన్ కళ్యాణ్ మీద వారికి ఉన్న అభిమానం వారి యొక్క పోరాట ప్రతిమతో ఇంకా మంచి స్థాయిలోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ ఎన్డీఏ కోటమిలో భాగంగా ఎవరికీ ఎప్పుడు ఏ సమస్య వచ్చినా జనసేన పార్టీ ఎప్పుడూ కూడా అండగా ఉంటుంది. వారిని అన్ని విధాల కాపాడుకుంటూ ముందుకు వెళ్తుంది. ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం. ప్రజలకు ఎప్పుడు కూడా అండగా ఉంటామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తూ మా అధినేత ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఐదు శాఖలను తీసుకొని గ్రామపంచాయతీలు కావచ్చు రూరల్ డెవలప్మెంట్ కావచ్చు తాగునీరు కావచ్చు సైన్స్ అండ్ టెక్నాలజీ కావచ్చు వీటన్నిటిని కూడా అభివృద్ధి చేసే విధంగా ఆయన శాఖలన్నిట్లు కొట్టి తీసుకొని నీతి నిజాయితీగా పరిపాలన అందించాలనీ సంకల్పంతో నిన్నటి నుంచే ఆయన పనిని ప్రజా సమస్యలను తీసుకొని వాటిని పరిశీలించే మార్గంలో అడుగులు ముందుకు వేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఆయన అడుగుజాడల్లో మేమంతా కూడా నడిచి ఇంకా ఉన్నత స్థాయికి చేరుకునే దానికి అడుగులు ముందుకు వేస్తామని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, అక్బర్, నవీన్, వెంకటాచలం మండలం నాయకులు శ్రీహరి, మనుబోలు మండల నాయకులు సుధాకర్, జనసైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

## కొణిదెల నాగబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు





శతఘ్ని న్యూస్: ఎన్డీఏ కూటమి విజియం తర్వాత కొణిదెల నాగబాబుని అమలాపురం పార్లమెంటరీ గౌరవ అధ్యక్షులు నల్లా శ్రీధర్, అమలాపురం మున్సిపాలిటీ కౌన్సిలర్ ఏడిద శ్రీను కలవడం జరిగింది.

## నరసన్నపేట జనసేన ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: నరసన్నపేట, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్, ఆ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఇక నుంది ప్రభుత్వం చేపట్టనున్న అన్ని సంక్షేమ మరియు అభివృద్ధి పనులలో పార్టీ శ్రేణులు మమేకం కావాలని అలాగే ప్రతి ఒక్కరి నుండి వాళ్ల గ్రామాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయి నుండి ప్రతి కార్యకర్త పార్టీ బలేపేతం చేయడానికి కృషి చేయాలి అని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరిని గౌరవించుకుంటూ ప్రజల సమస్యలు తీర్చటానికి కృషి చెయ్యాలని, భవిష్యత్తులో జనసేన పార్టీ నుండి ప్రజలు అవినీతి లేని పాలన చూడాలని కోరుతున్నారని తెలియజేసారు.



## కాపు బలిజ సంక్షేమ సేన అభినందనలు



శతఘ్ని న్యూస్: అమలాపురం, కాపు బలిజ సంక్షేమ సేన రాష్ట్ర రైతు విభాగం వారు పది సంవత్సరముల నిరీక్షణ కృషి పట్టుదల ఎన్ డి ఏ ఉమ్మడి కూటమి విజయోత్సాహముతో అసెంబ్లీలో తొలిసారి ఎమ్మెల్యేగా ఉప ముఖ్యమంత్రిగా అడుగుపెట్టిన కొణిదెల పవన్ కళ్యాణ్ కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి అలాగే అత్యధిక మెజార్టీలతో గెలుపొందిన ఎమ్మెల్యేలు అందరికీ కాపు బలిజ సంక్షేమ సేన అభినందనలు తెలుపుతూ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గంలో విజయోత్సవ సంబరాలు చేసుకున్న సంక్షేమ సేన కాపు బలిజ సంక్షేమ సేనకి కార్యాలయము ఏర్పాటు చేసి వసతులు కల్పించిన నల్లా శ్రీధర్ ని కాపు సంక్షేమ సేన వారు ఘనంగా సత్కరించిన అనంతరం కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమం కాపు బలిజ సంక్షేమ సేన రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు బసవ చినబాబు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి బాబులు అధికార ప్రతినిధి పత్తి దత్తుడు కే.బి.ఎస్.ఎస్ కోనసీమ జిల్లా అధ్యక్షులు తిక్కా శేషుబాబు కోనసీమ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు గొలకోటి వెంకటరెడ్డి కోనసీమ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిక్కా సరస్వతి కోనసీమ జిల్లా యువత అధ్యక్షుడు కంకిపాటి గోపి, కొత్తపేట నియోజకవర్గం అధ్యక్షులు మహాదశ బాబులు, ప్రధాన కార్యదర్శి పాలూరి నారాయణస్వామి నల్లా రెడ్డి నాయుడు, తిక్కా దొరబాబు, కొల్లా రామారావు, గట్టెం వీరు, బండారు స్వామి, బండి రాజా, కోన దీపు, ముత్యాల వివేక్, పప్పుల నానాజీ, కొనా గణేష్, గ్రంధి పని కుమార్, టి ఆర్ వి రావు, ఎం స్వామి, తులా రాజబాబు, నల్ల చైతన్య, మేకల వెంకటేశ్వరరావు, ఎన్ చిన్ను, నంద్యాల నారాయణ స్వామి, లంకలపల్లి ప్రసాద్, ఎన్ మణికంత, జి ఫణి కుమార్, జి అయ్యప్ప స్వామి, పోలిశెట్టి మహేష్, సంక్షేమ సేన నియోజకవర్గ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 24 జూన్ 2024




## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన డోన్ బిజెపి నాయకులు



శతఘ్ని న్యూస్: డోన్, స్వాతంత్ర్యం అనంతరం క్యాబినెట్ లో భారీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు పదవి చేపట్టి ఆ పదవికే వన్నె తెచ్చిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో జమ్మూ కాశ్మీర్ విషయంలో 370 అధికరణ విషయంలో విభేదించి దేశం అంతా ఒకే జెండా ఉండాలి భారతీయులు అందరూ ఒకటే కావున వేరు వేరు రాజ్యంగాలు, వేరు వేరు జాతీయ జెండాలు (జమ్మూ కాశ్మీర్ & భారతదేశం) ఉండకూడదు అని పేర్కొంటూ భారతీయుల కోసం, ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేసిన మహనీయులను ఆయన వర్ధంతి సందర్భంగా డోన్ నియోజకవర్గంలో డోన్ బిజెపి నాయకులు అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకట రమణ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కార్యక్రమంను ఉద్దేశించి డోన్ అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకట రమణతో పాటు, బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున శ్యాం ప్రసాద్ ముఖర్జీ భారతీయుల కోసం చేసిన సేవలను పేర్కొంటూ ఆయన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జునతో పాటు, డోన్ మండలం పట్టణం, రూరల్ అధ్యక్షులు సందు రాజశేఖర్, రవికుమార్, మండల కౌన్సిల్ మెంబర్ శ్రీకాంత్ నాయుడు, ఆర్ పి ఐ నాయకులు, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తామని బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్ కి సన్మానం



శతఘ్ని న్యూస్: సత్యవేడు, వరదయ్యపాలెం జనసేన మండల కమిటీ సభ్యులు వరదయ్యపాలెం మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్ ని ఇంటి వద్ద కలిసి సన్మానం చేయడం జరిగింది. మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ ఎవరు అధైర్యపడొద్దు ఈ ఎన్నికల సమయంలో కష్టపడి పనిచేసిన ప్రతి యొక్క జనసేన నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అయిన కోనేటి ఆదిమూలంతో చర్చించి తగ్గిన గుర్తింపు వచ్చే విధంగా నా వంతున నేను కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.

## ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు ఘనస్వాగతం



శతఘ్ని న్యూస్: ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి నరసాపురం విచ్చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు నర్సాపురం 22 వార్డు కొత్తకాలనీలో ప్రజల నుంచి ఘనస్వాగతం లభించింది. మహిళలు పూల వర్షం కురిపిస్తూ హారతులతో స్వాగతం పలికారు. వార్డులోని జనసైనికులు, వీర మహిళలు, తెదేపా, బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ కేకును నాయకర్ కట్ చేసి అందరికీ పంచారు.



## జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్




శతఘ్ని న్యూస్: రాజోలు, ఈదరాడ గ్రామంనకు చెందిన గుల్లింక బ్రహ్మానందం పుట్టినరోజు సందర్బంగా వారు ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఆదివారం సఖినేటిపల్లి స్టీమర్ రేవు మరియు పల్లిపాలెం ప్రాంత ప్రజలకు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న వారికీ జనసేనపార్టీ ఆద్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేయడం జరిగిందని జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు నామన నాగభూషణం తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఊప ముఖ్యమంత్రి పవన్ ని కలిసిన జనసేన నేత ఆర్.డీ.యస్




శతఘ్ని న్యూస్: మంగళవారం, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించి, ఉప ముఖ్యమంత్రిగా, శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని కోనసీమ జిల్లాజనసేన నేత ఆర్. డి.యస్.ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ సమావేశాలు ముగించుకుని మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇలాంటి విజయం కోసం ఎదురు చూశామని, ఆయన్ని కలవగానే ఒక్కసారిగా భావోద్వేగానికి గురై, అంతుపట్టని ఆనందం కలిగిందని ఆర్.డి.ఎస్ ప్రసాద్ తెలిపారు. అలాగే పవన్ కళ్యాణ్ స్ఫూర్తి పొందిన నాయకుల్లో ఒకరైన చేగువేరా ప్రతిమను పవన్ కి బహుకరించారు.

## చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: దెందులూరు నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలుపొంది శాసనసభ్యులుగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన చింతమనేని ప్రభాకర్ ని ఆదివారం దుగ్గిరాలలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జ్ జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన కూటమి ఎమ్మెల్యే షాజహాన్ బాషా



శతఘ్ని న్యూస్: మంగళగిరి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ని మదనపల్లె కూటమి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మరియు జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు, రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ మరియు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా షాజహాన్ బాషా డిప్యూటీ సీఎం మరియు వివిధ శాఖల మంత్రిగా పవన్ కళ్యాణ్ ఉండటం చాలా సంతోషకరమైన విషయమని వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంలో మదనపల్లి నియోజకవర్గం రాజకీయ పరిస్థితుల గురించి పవన్ కళ్యాణ్ షాజహాన్ బాషాని అడిగి తెలుసుకున్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 24 జూన్ 2024




## తాడిగడప శ్రీను కుటుంబానికి అండగా నిలిచిన జనసేన





శతఘ్ని న్యూస్: గోపాలపురం నియోజకవర్గం, దూబచర్ల (గాంధీ కాలని) జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తాడిగడప శ్రీను అకాల మరణం గ్రామ జనసేన పార్టీకి తీరని లోటుగా భావిస్తూ పార్టీ ఇంచార్జ్ సువర్ణరాజు ఆధ్వర్యంలో నల్లజర్ల మండల యూత్ ప్రెసిడెంట్ పురెళ్ల సత్యనారాయణ సారధ్యంలో, దూబచర్ల గ్రామ జనసైనికులతో ఈరోజు వారి కుటుంబాన్ని కలిసి వారికి అండగా ఉంటామని తెలిపారు. అలాగే వారికి పార్టీ తరపున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చెక్కు రూపంలో అందించి వారి ముగ్గురు పిల్లల పేరిట బ్యాంకులో ఫిక్సెడ్ డిపాజిట్ జమ చేయడం చేయడం జరిగింది. మరియు ఆ కుటుంబానికి మూడు నెలలకు సరిపడ నిత్యావసర సరుకులు, 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. మరణించిన శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని వచ్చిన పెద్దలు, నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ సువర్ణరాజుతో, జిల్లా కార్యదర్శి అచ్చుత సత్యనారాయణ, మండల అధ్యక్షులు చోడసాని బాపిరాజు, నల్లజర్ల మండల ఉపాధ్యక్షులు గుడిసె శివకృష్ణ, మండల నాయకులు రుద్రా శ్రీను, ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల సత్య, దూబచర్ల గ్రామ అధ్యక్షులు శివకాల సురేష్, పురెల్ల బాలకృష్ణ, జామి వాసు, లక్కోజు లక్ష్మణ్ తదితర మండల నాయకులు గ్రామ కమిటీ సభ్యులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: విశాఖ పశ్చిమ నియోజకవర్గం, 57 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు ప్రకాష్ జనసేన ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఊర్వశి జంక్షన్ నందు ఘనంగా అంగరంగా వైభవంగా జరిగాయి. విజయోత్సవ వేడుకల్లో సాకేత్ పురం నుంచి దుర్గాపురం ఆశవానిపాలెం మీదుగా ఊర్వశి జంక్షన్ వరకు భారీ ఏత్తునా ద్విచక్ర ర్యాలీ జరిగింది. అనంతరం కేక్ కటింగ్ ప్రకాష్ జనసేన ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 57 అవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట అజయ్ బాబు పాల్గొన్నారు. రాష్ట్రంలో 21 సీట్లకు 21 రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రెండు పార్లమెంట్లకు రెండు రావడంతో 100% స్ట్రైక్ రేట్ సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 57 వ వార్డు ఉపాధ్యక్షుడు కిట్టు ముఖ్య నాయకులు మొల్లి చిరంజీవి, యువ నాయకుడు మనోహర్, సాయి జనసేన, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుల కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన చిల్లపల్లి



శతఘ్ని న్యూస్: చీరాల, వేటపాలెం సముద్రతీరానికి విహారయాత్రకు వెళ్లిన మంగళగిరి, కొప్పారావు కాలనీకి చెందిన పడవల బాలసాయి, కొసనం బాలు ప్రమాదవశాత్తూ మృతి చెందిన విషయం తెలియగానే చీరాల గవర్నమెంట్ హాస్పిటల్లో ఉన్న వారి కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించి, వారికి జరగవలసిన ప్రొసీజర్ ను త్వరగా పూర్తి చేసి వారి కుటుంబ సభ్యులకు త్వరగా అందించాలని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సంబంధిత అధికారులను కలిసి కోరడం జరిగింది.

## పూల సుబ్బయ్యకు జనసేన నివాళులు





శతఘ్ని న్యూస్: మార్కాపురం పట్టణంలో ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర స్మారక స్తూపం పూల సుబ్బయ్య(మాజీ ఎమ్మెల్యే) 37వ వర్ధంతి సందర్భంగా వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. స్వాతంత్ర సమరయోధులైన పూల సుబ్బయ్య చేసిన పోరాటాలను అలాగే పశ్చిమప్రాంతంలో అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి చిరస్థాయిగా ప్రజల్లో నిలిచిపోయారు, ఇక్కడ ఉండే ప్రాజెక్టు కు వారి పేరు పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుగా నామకరణం చేశారు. అలాంటి గొప్ప మహనీయులకు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి నూనె సురేష్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు వెంకట్ ఆవుల మరియు వీరిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనితని మర్యాదపూర్వకంగా కలిసిన ఆరణి మదన్



శతఘ్ని న్యూస్: తిరుపతి, హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనితని ఆరణి మదన్ తిరుమలలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మదన్ శ్రీవారి ప్రతిమ తీర్థ ప్రసాదాలను మంత్రికి అందించడం జరిగింది.

## పారిశుధ్య కార్మికులతో చర్చించిన రామశ్రీనివాస్




శతఘ్ని న్యూస్: రాజంపేట, టి.సుండుపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యాలయ మేస్త్రి పి ఓబులేసు నేతృత్వంలో సిబ్బంది వారిచే నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో రాజంపేట జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ పర్యటించిన సందర్భంగా గ్రామపంచాయతీకి, సిబ్బంది వారికున్న సమస్యల పట్ల పరిస్కారం కోసం పలు అంశాలపై చర్చించారు.

## వీరఘట్టం ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలానికి చెందిన ప్రస్తుత సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఫక్రుద్దీన్ మెడికల్ లీవు పెట్టడం వల్లన అటాచ్మెంట్ బాధ్యతలు తీసుకున్నటువంటి సబ్ ఇన్స్పెక్టర్ జి.కలాధర్ ని జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా శాలువా కప్పి బొకే ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రధానంగా శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి అయిన జనసేన జానీ, వీరఘట్టం మండల అధ్యక్షులు మత్స పుండరికం, వీరఘట్టం టౌన్ టీమ్ సరిపల్లి అచ్చుత్ రావు, కర్నెన సాయిపవన్, ఉదయాన చరణ్, నందివాడ పండు, చుక్క భార్గవ్, చలివెంద్రీ గ్రామానికి చెందిన దత్తి గోపాల్ రావు మరియు శీరపు నాగరాజు, పురుష్, సందీప్, నవీన్, పృధ్వి, శ్రీను, భవాని, సురేష్ వావిల పల్లి గోవిందా మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 24 జూన్ 2024




# 22వ డివిజన్లో విజయోత్సవ వేడుకలు





శతఘ్ని న్యూస్: విజయవాడ, ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం విజయవాడ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్లో జనసైనికులు విజ్జి అశోక్ మరియు వారి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు & జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 22వ డివిజన్ జనసేన అధ్యక్షులు తోట శ్రీను, 21వ డివిజన్ అధ్యక్షుడు కొవ్వూరి కిరణ్ బాబు, తెలుగుదేశం అధ్యక్షులు గోరిపర్తి నమేశ్వరరావు, డివిజన్ కమిటీ సభ్యులు, నాయకులు, వీర మహిళలు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి విజయోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, వై.రామవరం మండలం కోట పంచాయతీలో ఎన్డీఏ కూటమి శ్రీమతి మిరియాల శిరీష దేవి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా కోట టిడిపి కార్యకర్త అయిన గౌతు చిన్నారావు పంచాయతీ గ్రామ ప్రజలందరికీ విజయోత్సాహంతో భోజనాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొర్ల శ్రీకాంత్ మరియు రాయవరపు లక్ష్మణరావు, రెడ్డి సత్యనారాయణ, కుప్ప శ్రీను, చిన్నాల దొర, కోటేశ్వరరావు మరియు జనసేన మండల నాయకులు ఆర్ పుష్ప రాజు, బిజెపి నాయకులు మడిగుంట్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబాన్ని పరామర్శించిన చిల్లపల్లి

శతఘ్ని న్యూస్: ఈపురుపాలెంలో చేనేత కుటుంబానికి చెందిన బాలికను బహిర్భూమికి వెళ్లినప్పుడు నలుగురు వ్యక్తులు ఆ బాలికను మానభంగం చేసి హత్య చేశారు. ఆదివారం జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆ బాలిక కుటుంబాన్ని కలిసి జనసేన పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపి వారి కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫోటోల ఏర్పాటు




శతఘ్ని న్యూస్: కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఆధ్వర్యంలో కాపవరం గ్రామ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటో మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఏర్పాటు చేయడం జరిగింది.

## అయోధ్య రామునికి నాట్యనీరాజనం

శతఘ్ని న్యూస్: తిరుపతి, సిటిజెన్ వెల్ఫేర్ ఫోరమ్ & ప్రైడ్ ఇండియా కల్చరల్స్ వారు నిర్వహించిన అయోధ్య రామునికి నాట్యనీరాజనం కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా తిరుపతి ఎమ్మెల్యే తనయుడు శివకుమార్, జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ పాల్గొనడం జరిగింది.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 24 జూన్ 2024






# యుద్ధాన్ని వెతుక్కుంటూ వచ్చిన ఆయుధం

★ పవన్ కళ్యాణ్ పేషీలోకి పవర్ ఫుల్ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్

★ ఆ అధికారినే పవన్ ఎందుకు కావాలనుకుంటున్నారంటే..?

శతఘ్ని న్యూస్: కొణిదల పవన్ కళ్యాణ్. పదేళ్ల పాటు అధికారం కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి. పవర్ స్టార్ గా అభిమానుల గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న కీర్తిని దాటి తిరిగి ప్రజలకు సేవ చేయాలంటే రాజకీయాలే మార్గమని పాలిటిక్స్ లోకి అడుగుపెట్టిన వ్యక్తి. అనేక అవమానాలు అడ్డంకులు దాటి మొన్నటి ఎన్నికల్లో 21స్థానాల్లో పోటీ చేసి 21 స్థానాలు గెల్చుకుని అసెంబ్లీలో అడుగుపెట్టిన జనసేనాని. అలాంటి నాయకుడికి టీడీపీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద బాధ్యతలను అప్పగించారు. డిప్యూటీ సీఎం తో పాటు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్, అటవీ–పర్యావరణం,సైన్స్ టెక్నాలజీ మంత్రిత్వశాఖల బాధ్యతలను పవన్ తీసుకున్నారు. ఇక చేతిలో ఉన్నది ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వాళ్లకు మేలు చేయటం తిరిగి రుణం తీర్చుకోవటమే. అందుకోసం పవన్ కళ్యాణ్ కు ఓ అద్భుతమైన టీమ్ కావాలి. ప్రత్యేకించి పవన్ పాలనలో ఆయన అనుకున్న లక్ష్యాలను నెరవేర్చటానికి సివిల్ సర్వెంట్స్ అధికారులుగా ఉండటం అవసరం. ఆర్.ఆర్.ఆర్ సినిమాలో ఓ డైలాగ్ ఉంటుంది యుద్ధాన్ని వెతుక్కుంటూ ఆయుధాలు వాటంతట అవే వస్తాయని. అలా ఓ ఆయుధం యుద్ధాన్ని వెతుక్కుంటూ కేరళ నుంచి ఏపీకి వస్తున్నట్లు సమాచారం. ఆయన పేరే మైలవరపు కృష్ణతేజ. కేరళ క్యాడర్ ఐఏఎస్ అధికారి. తెలుగు వ్యక్తి. ప్రస్తుతం కేరళలోని త్రిసూర్ జిల్లా కలెక్టర్.

ఎందుకు పవన్ కళ్యాణ్ ఏరికోరి కేరళ క్యాడర్ ఐఏఎస్ అధికారిని తన పేషీలోకి తెచ్చుకోవాలనుకుంటున్నారనేది చాలా ఆసక్తికరం. పవన్ కళ్యాణ్ దృష్టిని అంతలా ఆకర్షించేలా కృష్ణతేజ తన ఏడేళ్ల కెరీర్ లో ఎన్ని ఘనతలు సాధించారో తెలుసుకోవటం చాలా అవసరం. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కృష్ణతేజ 2014 సివిల్స్ పరీక్షల్లో 66ర్యాంకు సాధించి విజేతగా నిలిచారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న తర్వాత 2017లో కేరళ క్యాడర్ లో అలెప్పీ జిల్లా సబ్ కలెక్టర్ గా నియమితులైన కృష్ణతేజ చాలా తక్కువ సర్వీస్ లోనే దేశవ్యాప్తంగా పేరు సంపాదించారు. ఆయన కెరీర్ లో అద్భుతమైన పేరు సంపాదించిపెట్టిన, పవన్ కళ్యాణ్ లాంటి నాయకులను అంతలా ఆకర్షించిన ఘటనలు ఏంటో చూద్దాం.

**ఆపరేషన్ కుట్టునాడు**

2018లో వచ్చిన కేరళ వరదలు ఆ రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. ఆ వరదల ప్రభావం భయానకంగా పడిన జిల్లాల్లో అలెప్పీ ఒకటి. వరదల సమయంలో అలెప్పీ జిల్లాకు సబ్ కలెక్టర్ గా ఉన్న కృష్ణతేజకు పూర్తి స్థాయి అధికారిగా అదే ఫస్ట్ పోస్టింగ్. రైస్ బౌల్ ఆఫ్ కేరళగా పిలుచుకునే కుట్టునాడు ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాతయనే ముందస్తు సమాచారం

సబ్ కలెక్టర్ గా ఉన్న కృష్ణతేజకు అందిండి. అంతగా అనుభవం లాంటి ఆఫీసర్లు సాధారణంగా అలాంటి సందర్భాల్లో కలెక్టర్ పైనో, లేదా ఎమ్మెల్యేలు, మంత్రుల వంటి రాజకీయనాయకుల నిర్ణయాలపైనో ఆధారపడతారు వాటి కోసం ఎదురు చూస్తున్నారు. కానీ కృష్ణతేజ ఆపరేషన్ కుట్టునాడు అనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న రెండున్నర లక్షల మంది ప్రజలను 48గంటల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. స్థానిక మత్స్యకారులు, బోటు యజమానులు అందరితోనూ హుటాహుటిన సమావేశమైన కృష్ణతేజ ఈ రెస్క్యూ ఆపరేషన్ ను ప్రారంభించారు. పై అధికారులకు ఏం జరిగిందో తెలిసే లోపే స్థానిక యువతతో కలిసి 48గంటల్లో రెండున్నర లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కృష్ణతేజ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆపరేషన్ కుట్టునాడు సూపర్ సక్సెస్. స్వయంగా రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్న కృష్ణతేజ వరదల ప్రభావం లోతట్టు ప్రాంతాల ప్రజలపై పడకుండా తప్పించగలిగారు. ఇది ఓ ఐఏఎస్ అధికారిగా ఆయన సాధించిన మొదటి విజయం. దేశంలోనే అతి సమర్థవంతమైన రెస్క్యూ ఆపరేషన్స్ లో ఒకటిగా ఆపరేషన్ కుట్టునాడు నిలిచింది.

**ఐయామ్ ఫర్ అలెప్పీ**

ఆపరేషన్ కుట్టునాడు అనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి సక్సెస్ చేసి కృష్ణతేజ ఊరుకోలేదు. వరదల ప్రభావం తగ్గిన తర్వాత బాధితుల కోసం ఏమైనా చేయాలనే దిశగా ఆలోచనలను సాగించారు. ఓ ప్రభుత్వ అధికారిగా గవర్నమెంట్ నుంచి అందే సాయం కోసమే ఎదురుచూస్తూ కూర్చోకుండా 'ఐయామ్ ఫర్ అలెప్పీ' పేరుతో ఓ ఫేస్ బుక్ క్యాంపెయిన్ ను ప్రారంభించారు. ఇది ఎంతో మంది కేరళవాసులను ఆకర్షించింది. అలెప్పీ కి తమ వంతు సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం ఇంటర్నెట్ లో వైరల్ గా మారటంతో వేరే రాష్ట్రాల నుంచి అలెప్పీ కోసం సాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈనాడు సంస్థల అధినేత దివంగత రామోజీరావు తన పత్రిక ద్వారా  విరాళాలను సేకరించి అలెప్పీలో ఇళ్లను నిర్మించి బాధితులకు అందించాలనే ప్రాజెక్టును చేపట్టారు. ఆ బాధ్యతలను కృష్ణతేజకే రామోజీరావు అప్పగించారు. బాహుబలి టీమ్ ద్వారా రాజమౌళి, యాంకర్ సుమ ఇలా ఎంతో మంది అలెప్పీలో బాధితుల కోసం తరలివచ్చేలా కృష్ణతేజ మాట్లాడి ఒప్పించగలిగారు. పడవలు కోల్పోయిన వారికి జీవనోపాధి కోసం పడవలు, నిత్యావసర సరుకులు, స్కూళ్లను తిరిగి కట్టడం, ఇళ్లు కోల్పోయిన బాధితులకు తిరిగి సొంత ఇంటిని కట్టించి ఇవ్వటం ఐయామ్ ఫర్ అలెప్పీ ఓ ఫేస్ బుక్ సాధించిన విప్లవం అంతా ఇంతా కాదు. యునిసెఫ్ లాంటి సంస్థల దృష్టిని ఆకర్షించి వాళ్లే పేజ్ ను మెయింటైన్ చేశారంటే అర్థం చేసుకోవచ్చు కృష్ణతేజ ప్రణాళికలు ఏ స్థాయిలో ఉంటాయో. వరదల కారణంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నెహ్రూ ట్రోఫీ బోట్ రేస్ ను తిరిగి ప్రారంభించేలా చేశారు. 2019లో కేరళవాసులు అక్కున చేర్చుకున్న అల్లు అర్జున్ ను, ఆ తర్వాత ఏడాది క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ను బోట్ రేస్ కి అతిథులుగా పిలిచి పర్యాటకులను అలెప్పీ వైపు ఆకర్షించేలా కృష్ణతేజ చేయగలిగారు. ఇంత చేశారు కాబట్టే అలెప్పీ సబ్ కలెక్టర్ పొజిషన్ నుంచి బదిలీపై కృష్ణతేజ పర్యాటక శాఖకు వెళ్లిపోతున్నట్లు అలెప్పీ వాసులు తల్లడిల్లిపోయారు. అద్భుతమైన అధికారిని వదులుకోలేమంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు.

**పర్యాటక శాఖలో విప్లవాత్మక మార్పులు**

కేరళ అంటేనే పర్యాటకం. అలాంటి పర్యాటక శాఖకు మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన కృష్ణతేజ ఆ శాఖలోనూ తనదైన మార్క్ చూపించారు. మిషన్ ఫేస్ లిఫ్ట్ పేరుతో పర్యాటకులను ఆకర్షించేలా పాడుబడిపోయిన టూరిజం హోటళ్లను మోడ్రనైజ్ చేయించారు కృష్ణతేజ. కె.టి.డి.సి ఆధ్వర్యంలోని రిసార్టులను అభివృద్ధి చేయటంతో పాటు మాయా పేరుతో ఓ చాట్ బోట్ ను క్రియేట్ చేయించి కేరళ టూరిజం కోసం వచ్చే పర్యాటకులను గైడ్ చేసేలా సాంకేతికతను రూపొందించటంలో కృష్ణతేజ సక్సెస్ అయ్యారు. క్యారవాన్ కేరళ పేరుతో ఓ చిన్న క్యారవాన్ ను అద్దె తీసుకుని కేరళలో నచ్చిన ప్రాంతానికి మీ కుటుంబంతో సహా తిరిగిరండి అంటూ ఆయన తీసుకువచ్చిన మరో ఆలోచన కేరళ టూరిజంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ఇదే సమయంలో కరోనా విలయం కేరళను చుట్టేయటంతో ప్రజలకు మరింత సేవలను అందించేలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృష్ణతేజకు కేరళ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ గానూ నియమించింది. అంతటి కల్లోల విపత్తులోనూ ప్రజలు ఆకలితో పస్తులు ఉండకుండా ప్రతీ ఇంటికి ఫుడ్ కిట్ ఇంకా నిత్యావసరాల కిట్ లను అందించేలా కృష్ణతేజ రూపొందించి రూట్ మ్యాప్ కేరళ మొత్తం ఆయన పనితీరును మరోసారి వార్తల్లో నిలిచేలా చేసింది. ఆ తర్వాత తనకు ఎంతగానో పేరు తెచ్చి పెట్టిన అలెప్పీ జిల్లాకే కలెక్టర్ గా నియమితులయ్యారు కృష్ణతేజ

**అలెప్పీలో రిసార్టు మాఫియాను తరిమికొట్టి :**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 200 కోట్ల రూపాయల ఆస్తి, కళ్లు చెదిరిపోయే రీతిలో కట్టిన 54 విలాసవంతమైన విల్లాలు, అన్నీ అక్రమంగా సరస్సును చెరచి కట్టుకున్నవే. జేసీబీ ఇనుప హస్తాలతో ఒక్కో దెబ్బ వేస్తుంటే ఒక్కొక్కటిగా కుప్పకూలిపోయేలా చేశారు కృష్ణతేజ. కేరళలోని అలెప్పీ జిల్లాలో ప్రవహిస్తున్న వెంబనాడ్ సరస్సు, కేపికో రిసార్టు పేరు తెలియని వాళ్లుండరు. అంత విలాసవంతమైన రిసార్టు అది. సామాన్యులకు అసలు నో ఎంట్రీ. ఒక్క రాత్రి అక్కడ గడపాలంటే 55 వేల రూపాయలు. మూడెకరాల దీవిలో కట్టుకుంటామన్నారు. ఎలాగోలా అనుమతులు తెచ్చుకున్నారు. అడిగే వాడెవ్వడని దాన్ని పదెకరాలకు పొదుముకున్నారు. ఇదేంటని ప్రశ్నించిన అమాయక మత్స్యకారులను తొక్కి పడేశారు. కానీ ఓ ఐదుగురు కుర్రాళ్లు మాత్రం తగ్గలేదు. కోర్టుల చుట్టూ తిరిగారు. వాళ్లకి మరింత మంది ప్రకృతి ప్రేమికులు తోడై న్యాయం స్థానం అనుమతులు తెచ్చుకున్నారు. సమస్యంతా ఇక్కడే వాటిని అమలు చేసే అధికారి ఎవ్వడని. కానీ ఈసారి అలెప్పీ కలెక్టర్ గా అక్కడకు వచ్చింది 2018 వరదలు వచ్చినప్పుడు అదే అలెప్పీలో అణువణువూ తిరిగిన వ్యక్తి. చేతిలో సుప్రీం కోర్టు ఆర్డర్సు ఉంటే ఇంకెవ్వడికి భయపడాలి అన్నట్లు కృష్ణతేజ వ్యవహరించారు. ఒక్క పైసా కూడా ప్రజల ఖర్చు లేకుండా మొత్తం ఓనర్లతోనే డబ్బు కక్కించి 54 విల్లాలు కుప్పకూలేలా చేశారు కృష్ణతేజ. అలెప్పీలో రిసార్టు మాఫియాను తరిమికొట్టారు. కొవిడ్ కారణంగా తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలకు సెలబ్రెటీల ద్వారా చదువుకు సాయం అందించి అక్కడి పిల్లలకు కలెక్టర్ మామన్ గా పేరు తెచ్చుకున్నారు. ఎంత మంది చిన్నారులు కృష్ణతేజ బొమ్మలు గీసి ఆయనకే ప్రజెంట్ చేశారో లెక్కనే లేదు. అక్కడ పిల్లల దృష్టిలో ఆయన హీరో. ప్రజల దృష్టిలో సమర్థవంతమైన అధికారి.

ప్రస్తుతం కృష్ణతేజ త్రిసూర్ జిల్లా కలెక్టర్ గా ఉన్నారు. వీఐపీ అంటూ ఓటర్ కు పట్టం కడుతూ ఇటీవలే ఆయన అక్కడ ఆర్వోగా నిర్వహించిన ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం ప్రశంసలు అందుకున్నాయి. చిన్నారుల సంక్షేమం కోసం ఆయన పడుతున్న తపన కేంద్రం నుంచి బాలల హక్కుల పరిరక్షణ అవార్డు దక్కేలా చేసింది. ఇవన్నీ గమనించిన పవన్ కళ్యాణ్ ఇలాంటి అధికారి తన పేషీలో ఉండాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఆ ఇద్దరి మధ్య జరిగిన చర్చల్లో దీనిపై ఓ నిర్ణయానికి వచ్చారు. ముఖ్యమంత్రిని చంద్రబాబు నాయుడు ను సైతం పవన్ కళ్యాణ్, కృష్ణతేజ కలిశారు. కేంద్రానికి సమాచారం అందించటం ద్వారా డెప్యూటేషన్ పై ఏపీకి వచ్చి పవన్ కళ్యాణ్ పేషీలో కృష్ణతేజ బాధ్యతలు చేపట్టే అవకాశాలే కనిపిస్తున్నాయి. నిఖార్సైన, నిజాయితీ, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న అధికారులు తన పేషీలో ఉంటే ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించొచ్చనే పవన్ ఆశయానికి తోడుగా ఇప్పుడు కృష్ణతేజ లాంటి అధికారి తోడు అవ్వనున్నారని సచివాలయ వర్గాలైతే మాట్లాడుకుంటున్నాయి.